దుకాణాలు నిర్ణీత సమయానికి మూసేయాలి

సీపీ, సందీప్ శాండిల్య

సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, పబ్, మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో మూసివేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య సూచించారు. ఆయా దుకాణాల పని వేళలను వెల్లడించారు.

సమయం/రోజులు	దుకాణాలు/ఇతర సంస్థలు	హోటల్స్ అండ్ రెస్టారెంట్	బార్ అండ్ రెస్టారెంట్(2 బి లైసెన్స్)	పబ్(2 బీ లైసెన్స్)	వైన్‌షాప్(ఏ-4 లైసెన్స్)
ఓపెనింగ్ సమయం	ఉదయం 9 గంటలు	ఉదయం 5 గంటలు	ఉదయం 10 గంటలు	ఉదయం 10 గంటలు	ఉదయం 10 గంటలు
క్లోజింగ్ సమయం	రాత్రి 11 గంటలు	అర్ధరాత్రి 12 గంటలు	అర్ధరాత్రి 12 గంటలు	అర్ధరాత్రి 12 గంటలు	రాత్రి 11 గంటలు
		శుక్రవారం / శనివారం			
ఓపెనింగ్ సమయం	ఉదయం 9 గంటలు	ఉదయం 5 గంటలు	ఉదయం 10 గంటలు	ఉదయం 10 గంటలు	ఉదయం 10 గంటలు
క్లోజింగ్ సమయం	రాత్రి 11 గంటలు	అర్ధరాత్రి 12 గంటలు	అర్ధరాత్రి ఒంటి గంట	అర్ధరాత్రి ఒంటి గంట	రాత్రి 11 గంటలు

ఆడిట్ దివస్ వాకథాన్..

ప్రారంభించిన ప్రముఖ అథ్లెట్ ప్రీతి లంబా

ఖైరతాబాద్, నవంబర్ 19 : ఆడిట్, అకౌంట్స్ శాఖ ఆధ్వర్యంలో ఆడిట్ దివస్‌లో భాగంగా ఆదివారం ఏజీ కార్యాలయం వద్ద వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌ను ప్రముఖ అసియా క్రీడాకారిణి, అథ్లెట్ ప్రీతి లంబా, కమర్షియల్ ఆడిట్ విభాగం డైరెక్టర్ జనరల్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ ఆనందియా దాస్ గుప్తా, అకౌంటెంట్ జనరల్ సుధా రంజన్‌తో కలిసి ప్రారంభించారు. కంట్రోలర్ ఆఫ్ ఆడిట్ జనరల్ (కాగ్) సూత్రాలు, పారదర్శకత, జవాబుదారితనం, సుపరిపాలన తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ వాకథాన్ నిర్వహించినట్లు డైరెక్టర్ జనరల్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

చేతులెత్తేసిన కమలం

- కలిసిరాని కేంద్ర ఉద్దండుల సభలు
- ఊపు ఆ రోజుకే..
- కొనసాగించలేకపోతున్న రాష్ట్ర క్యాడర్
- కొనసాగుతున్న రాజీనామాల పర్వం

సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : కమలం నీరుగారిపోతున్నది. ప్రధానితో సహా కేంద్ర మంత్రుల సభలు ఆశించిన ఫలితాలివ్వడం లేదు. ఏ రోజుకు ఆరోజు ఊపే గానీ.. ఆ తర్వాత రోజు మళ్లీ కాషాయ ప్రభావం అంతగా ఉండటం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పకడ్బందీ ప్రణాళికలు చేపట్టింది. కేంద్ర ఉద్దండులతో భారీ సభలు నిర్వహించి.. ప్రజల్లో ఆదరణ సంపాదించాలని భావించింది. అనుకున్నట్టుగానే నియోజక వర్గాల్లో భారీ సభలు నిర్వహిస్తున్నారు. కానీ, వాటి వల్ల కాషాయం పార్టీకి మాత్రం మైలేజీ రావడం లేదని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. కేంద్ర మంత్రుల సభలు రాష్ట్రంలో కొంత హైప్ తీసుకొచ్చినా.. ఆ హైప్‌ను కొనసాగించడంలో రాష్ట్ర బీజేపీ దళం వెనుకబడిపోయిందంటూ ఆ పార్టీ వర్గాలే చర్చించుకుంటున్నాయి. గ్రేటర్‌లో ప్రధాని సభలు కూడా ఓటర్లను ప్రభావితం చేయలేదని మాట్లాడుకుంటున్నారు. పార్టీలో అంతోఇంతో ప్రభ ఉన్న నాయకులు వారి వారీ నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారు. పెద్దగా ఇతర నియోజకవర్గాలపై దృష్టి సారించలేకపోతున్నారు. దీంతో బీజేపీ గాలి పెద్దగా వీచడం లేదు.

కాషాయంలో రచ్చ..!

ఓవైపు ఉద్దండుల సభలు ఓటర్లను ఆకట్టుకోలేకపోతున్నాయని రాష్ట్ర నాయకత్వం నైరాశ్యంలో ఉంటే.. మరోవైపు నాయకులు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ రాజీనామాల పర్వం కొనసాగించడం వారికి పెద్ద తలనొప్పిగా మారింది. వీటిని అదుపు చేయడంలోనూ అధి నాయకులు వెనుకబడిపోతున్నారు. దీంతో, కమలంలో లుకలుకల ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నా.. ఆ పార్టీలో ఐక్యత కనిపించడం లేదు. ఎవరు పార్టీలో ఉంటారో.? ఎవరు రాజీనామా చేస్తారో.? తెలియని విపత్కర పరిస్థితులు కాషాయంలో ఉన్నాయి. గ్రేటర్‌లో ఆ పార్టీ నాయకులు కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్నారు. మరి కొందరూ టికెట్ రాలేదని అసంతృప్తితో ఉన్నారు. వీరంతా టికెట్ వచ్చిన వారికి మద్దతుగా ప్రచారంలో కూడా పెద్దగా కనిపించడం లేదని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తాజాగా.. మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బోడుప్పల్ 14వ డివిజన్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వచ్చారు. వీరికి తోడు అంబర్‌పేట, ముషీరాబాద్, సికింద్రాబాద్, నాంపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నాయకులను కాపాడుకోవడమే కమల దళానికి సవాల్‌గా మారింది. ఇక ఎన్నికల ప్రచారంలో వారి హవా అంతంత మాత్రంగానే ఉండటంతో గెలుపుపై కమలం ఆశలు వదులుకున్నట్టుందని విశ్లేషకులు చర్చిస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

అబిడ్స్	:9182777710	ఉప్పల్	:9182777697
అమీర్‌పేట్	:9182777684	సికింద్రాబాద్	:9182777694
చిక్కడపల్లి	:9182777709	కంటోన్మెంట్	:9182777695
చార్మినార్	:9182777275	కుత్బుల్లాపూర్	:9182777682
రాజేంద్రనగర్	:9182777210	కూకట్‌పల్లి	:9182777681
ఎల్.బి.నగర్	:9182777707	శేరిలింగంపల్లి	:9182777746
మలక్‌పేట్	:9182777693	తార్నాక	:9182777697
మహేశ్వరం	:9182777703	మల్కాజ్‌గిరి	:9182777702

బంజారాహిల్స్: 8096677689, 9848077857

నేడు నగరంలో కేటీఆర్ రోడ్ షో

సిటీబ్యూరో, నవంబర్ 19(నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటించనున్నారు. గ్రేటర్‌లో నియోజకవర్గాల వారీగా ఈ నెల 16 నుంచి రోడ్ షోలు నిర్వహిస్తూ.. బీఆర్ఎస్ అభ్యర్థుల తరుపున ప్రచారం చేపట్టారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి కేటీఆర్ పర్యటన ప్రారంభమవుతోంది. ఆయా నియోజకవర్గాల్లో స్థానిక క్యాడర్ పకడ్బందీ ఏర్పాట్లతో సిద్ధమయ్యాయి. రోడ్ షో నిర్వహించే ప్రధాన కూడళ్ల వద్ద ప్రచారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి, గోషామహల్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో పర్యటన పూర్తి చేశారు.

మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

H.O. 7-1-59/7, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా, ప్లాస్టిక్ వరల్డ్ ప్రక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్- 500016.
టెలిఫోన్: 040-23740534, ఇ-మెయిల్: ho@mahaveerbank.com

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

డిమాండ్ నోటీస్

దిగువ వారికి:
బి. మనోజ్ గౌడ్ & బి. మానస గౌడ్ ప్రదేశం: హైదరాబాద్
6-6-35/4 కవాడిగూడ, పెట్రోల్ బంక్ ప్రక్కన, చిత్రాల కాంపౌండ్, సికింద్రాబాద్ - 500080 తేది: 17-11-2023

సర్,

Ref: మీ రుణ ఖాతా TL A/c నం. 004611200000083-బి. మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్- సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ &ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

1) మీరు మా బ్యాంక్, అమీర్‌పేట్ శాఖ నుండి దిగువ రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	టర్మ్‌లోన్	రూ. 1,35,00,000/-
2	ఖాతా నం.	004611200000083
3	వ్యవధి	120 నెలలు
4	ROI	14 %
5	EMI	రూ. 2,09,610/-
6	సెక్యూరిటీ	శ్రీ బి. మనోజ్ గౌడ్ మరియు బి. మానసగౌడ్‌కు చెంది ఉండి ఆర్ఆర్‌జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఓల్డ్ బోయిన్‌పల్లి గ్రామం వద్ద గల విస్తీర్ణం 222.22 చ.గజాలు లేదా 185.77 చ.మీటర్లు (1160 చ.గజాలలో), సర్వే నం. 54&55 లో, ప్లాట్ నం. 9 పార్ట్‌పై ఇంటి నం. 8-7-177/1/9 (పాత) 8-7-177/71/2 (కొత్త) పార్ట్ మొత్తం యొక్క నమోదిత తనఖా. సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నం. 9/1 పై ఇంటి నం. 7-177/1/9/1 దక్షిణం : ప్లాట్ నం. 9 పార్ట్ పై ఇంటి నం. 7-177-1-9 యొక్క పార్ట్. తూర్పు : 25' వెడల్పు రోడ్డు పడమర : ప్లాట్ నం. 9 పార్ట్ పై ఇంటి నం. 7-177/1/9 యొక్క పార్ట్. వ్యక్తిగత హామీ: 1) శ్రీ సంజీవ్ రావు భండారి.
7	సెక్యూరిటీ తనఖా	డాక్యుమెంట్ నం. 3514/2022 తేది: 27-06-2022 ప్రకారం పాయింట్ నం. 6లో తెలిపిన పై ఆస్తికి సంబంధించి ఒరిజినల్ టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట మరియు జిల్లా రిజిస్ట్రార్, బాలానగర్ వద్ద నమోదైన తనఖా, 28-06-2022న డాక్యుమెంట్ నం. 3522/2022 ప్రకారం మీ ద్వారా న్యాయోచిత తనఖా కల్పించబడినది.

2) ఖాతా క్రమరహితంగా/ EMI చెల్లించని కారణంగా క్రమరహితంగా మారినవి మరియు **30-09-2023**న NPA గా వర్గీకరించబడినది.
(a) 30-09-2023 నాటికి టర్మ్‌లోన్ అకౌంట్ నం. 004611200000083లో బకాయి మొత్తం **రూ. 1,35,24,569/- (ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 31-08-2023 వరకు వడ్డీతో సహా**, మీరు వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. RBI మార్గదర్శకాల ప్రకారం, ప్రస్తుతం మీ ఖాతా నం.**004611200000083**, 30-09-2023 నుండి వర్తింపుతో NPA a/c-సబ్ స్టాండర్డ్‌గా మార్చబడినది.
3) మేము పలుమార్లు డిమాండ్లు మరియు ఫోన్ కాల్స్ చేసినప్పటికీ మీరు గాని లేదా హామీదారుగాని మీ టర్మ్‌లోన్ ఖాతాలో ఎవర్‌డ్యూ మొత్తాన్ని క్లియర్ చేయలేదు. గతంలో మేము అనేక రీకాల్ నోటీసులు జారీ చేసాము.

క్ర.సం.	తేది:	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా	పోస్టల్ రిజిస్టర్డ్ నంబర్	రిమార్కులు
	18-03-2023	బి.మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్	మానస గౌడ్‌కు హ్యాండ్ డెలివరీ ఇవ్వబడినది	మానస గౌడ్‌కు హ్యాండ్ డెలివరీ ఇవ్వబడినది
	18-03-2023	బి. సంజీవ భండారి		
	20-07-2023	బి.మనోజ్ గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041800385IN	తిరిగివచ్చినది
		బి.మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్	RN041800646IN	
		బి. సంజీవ భండారి	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041800527IN	
1	18-08-2023	బి.మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN002423357IN	డోర్ లాక్డ్, క్లెయిమ్ చేయలేదు
	18-08-2023	బి. సంజీవ భండారి	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN002423470IN	డోర్ లాక్డ్, క్లెయిమ్ చేయలేదు
2	04-10-2023	బి.మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889541IN	క్లెయిమ్ చేయలేదు
	04-10-2023	బి. సంజీవ భండారి	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889555IN	క్లెయిమ్ చేయలేదు
	04-10-2023	బి.మనోజ్ గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889524IN	క్లెయిమ్ చేయలేదు
	04-10-2023	బి. సంజీవ భండారి	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889572IN	క్లెయిమ్ చేయలేదు
	04-10-2023	బి. మానస గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889569IN	క్లెయిమ్ చేయలేదు
	04-10-2023	బి. మానస గౌడ్	రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా RN041889538IN	క్లెయిమ్ చేయలేదు

4) నోటీసు తేది నుండి 60 రోజులలోగా పూర్తిగా మీ బకాయి చెల్లించవల్సిందిగా మరియు **రూ. 1,35,24,569/- (ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు 31.08.2023 వరకు వడ్డీతో సహా మరియు 01-09-2023 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ మొత్తాన్ని చెల్లించవల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్లు అయిన బ్యాంక్ మిమ్మల్ని కోరుతోంది. లేని యెడల ఆస్తికి చట్టం క్రింద ఇవ్వబడిన అన్ని హక్కులను అన్నింటినీ అమలుచేయుటకు మేము కట్టుబడి ఉన్నాము. తేది: 27-06-2022న డాక్యుమెంట్ నం. 3522/2022 ప్రకారం రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ వద్ద టైటిల్ డీడ్స్ డిపాజిట్ మెమోరాండం మీ ద్వారా కల్పించబడింది.
5) 60 రోజులలోగా పూర్తి బకాయిలను పూర్తిగా చెల్లించుటలో మీరు విఫలమైతే మరియు చట్టం క్రింద అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకున్నట్లయితే మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ప్రోసీడింగ్స్‌తో బకాయిలు అన్ని పూర్తిగా చెల్లించబడనట్లయితే, T.S. కో- ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ నిబంధనలు ప్రకారం మిగులు మొత్తాన్ని రాబట్టుకొనుటకు మీపై ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు మేము కట్టుబడి ఉంటామని గమనించగలరు. 6) ఈ నోటీసు స్వీకరణ తర్వాత చట్టం ప్రకారం బ్యాంక్ అనుమతి లేకుండా వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి మినహా పై సెక్యూరిటీలు విక్రయించుట లేదా వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడుతున్నారని/ నియంత్రించబడుతున్నారని మీరు గమనించగలరు. ఈ చట్టం యొక్క ఏదేని ఉల్లంఘన తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని గమనించగలరు.

హామీదారుకు కాపీ:
బి.సంజీవ్ భండారి: 6-6-35/4 కవాడిగూడ, పెట్రోల్ బంక్ దగ్గర, చిత్రాల కౌంపౌండ్, సికింద్రాబాద్-500080.
ఆస్తి యజమానులకు కాపీ (ఆస్తి బ్యాంక్ లోన్ నుండి కొనుగోలు చేయబడింది.)
బి. మనోజ్ గౌడ్ మరియు బి. మానస గౌడ్, ఇ.నం. 8-7-177/1/9 (పాత) 8-7-177/71/2 (కొత్త), ప్లాట్ నం.9 పార్ట్, సర్వే నం.54 & 55, స్వర్ణధామ్ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి గ్రామం.

మీ విధేయులు
మహావీర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
సం/-
(శ్రీ విజయ్ కుమార్ చౌదల)
MD/CEO/ అధీకృత అధికారి